Eenaadu Warangal (Palakurthy Mandal) EDITION - March 23, 2012

# కష్టపడి చదివితేనే ఉత్తమ ఫలితాలు

**తొర్రూరు, న్యూస్‌టుడే:** విద్యార్థులు తమ లక్ష్య సాధనకు కష్టపడి చదివితేనే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ సంస్థ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షురాలు లీలాలక్ష్మారెడ్డి చెప్పారు. గురువారం తొర్రూరులో వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో38 రోజులుగా జిల్లాలో వివిధ పాఠశాలల నుంచి ఎంపిక చేయబడిన 284 మంది విద్యార్థులకు నిర్వహించిన ఉచిత శిక్షణ ముగింపు సందర్భంగా నిర్వహించిన వీడ్కోలు సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామీణ విద్యార్థుల్లో ప్రతిభను వెలికి తీయడానికి వందేమాతరం ఫౌండేషన్ సంస్థ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ఫలితాలు సాధించే శిక్షణ ఇవ్వడంతో విద్యార్థుల్లో మానసిక స్థైర్యం పెరిగిందన్నారు. జిల్లా పరీక్షల నిర్వహణ బోర్డు కార్యదర్శి మొగిలయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇచ్చిన ఎంపీఎఫ్ రాష్ట్ర డైరెక్టర్ టి. రవీందర్‌రావు సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. విద్యార్థుల్లో చదువుతో పాటు క్రమశిక్షణ, దేశభక్తిభావం పెంపొందించడం సమాజ ప్రగతికి ఎంతో ఉపయోగం అన్నారు. ప్రముఖ మానసిక నిపుణులు పి.గోపి మాట్లాడుతూ అక్షరం జీవిత గమ్యాన్నిమారుస్తుందన్నారు. అందుకు ప్రతి ఒక్కరు ఉన్నత విద్యావంతులుగా ఎదిగి తమ లక్ష్యాలను సుగమమం చేసుకోవాలన్నారు. మార్కుల కోసం కాకుండా మానసిక విజ్ఞాన కోసం విద్యార్జన చేయాలన్నారు. విద్యార్థులకు మానసిక ఒత్తిడి పెంచకుండా తల్లితండ్రులు, ఉపాధ్యాయులు తగిన శ్రద్ధ వహించాలన్నారు. వందేమాతరం ఫౌండేషన్ రాష్ట్ర డైరెక్టర్ టి. రవీందర్‌రావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఫలితాలు పడిపోకుండా ప్రతిభావంతులైన విద్యార్థులకు ఉచిత శిక్షణ అత్యధిక మార్కులు పొందేలా తీర్చి దిద్దుతున్నామన్నారు. పేద విద్యార్థులకు నిర్వహిస్తున్న శిక్షణ తరగతులకు సహకారం అందించిన వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యాంప్ ఇన్‌ఛార్జి బుధారపు శ్రీనివాస్, రమేష్, గురూజీ,వి.నారాయణ, బి.యాదగిరి, కె. కమలాకరస్వామి, కిరణ్‌రెడ్డి, దర్గయ్య,మహేందర్‌తో పాటు ఉచిత శిక్షణలో పాఠాలు బోధించిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థులు గురువులకు, తల్లిదండ్రులకు పాద పూజ చేయడం ప్రత్యేకతను సంతరించుకుంది.



తల్లితండ్రులకు పాద పూజలు చేస్తున్న విద్యార్థులు

ప్రజా చైతన్యం కోసం తోలు బొమ్మలాటలు నిర్వహిస్తున్నట్లు హైదరాబాద్‌కు చెందిన స్ఫూర్తి థియేటర్ ఫర్ ఎడ్యుకేషనల్ పప్పెట్రీ అండ్ క్రాఫ్ట్ సంస్థ ప్రధాన కార్యదర్శి పద్మిని చెప్పారు. విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో బాల్య వివాహాల నియంత్రణపై అవగాహన కలిగించేలా 'నన్ను చదివించండి' అనే ప్రదర్శన బొమ్మలతో నిర్వహించారు. హైద్రాబాద్‌లోని గోల్‌నాక ప్రాంతానికి చెందిన అజంపుర పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థులు నిర్వహించిన తోలు బొమ్మలాట కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.